# TENTH CLASS MODEL PAPER

## PUBLIC EXAMINATIONS - 2020

**Time: 3 Hrs. 15 Min.** **GENERAL SCIENCE PAPER - I & II** **Max. Marks: 100**

**సూచనలు:**

1) ఈ ప్రశ్నాపత్రంలో పార్ట్ - A, B విభాగాలు ఉంటాయి.
2) పార్ట్ - Aలో భౌతికశాస్త్రం, పార్ట్ - Bలో జీవశాస్త్రం ప్రశ్నలు ఉంటాయి.
3) పార్ట్ - A, B లలో ప్రతి విభాగంలో నాలుగు సెక్షన్‌లు ఉంటాయి.
4) ఈ ప్రశ్నపత్రంలో 33 ప్రశ్నలు ఉంటాయి.
5) పార్ట్ - A, B లలో సెక్షన్ - IVలోని ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ఉంటుంది.
6) అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా రాయాలి.
7) 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదవడానికి కేటాయించాలి.

### పార్ట్ - A

### సెక్షన్ - I

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు 1 మార్కు. **6 × 1 = 6**

**1.** P: A, B అనే పదార్థాల విశిష్టోష్ణాలు వరుసగా 0.031 cal/g.°C, 0.092 cal/g.°C అయితే A అనే పదార్థం త్వరగా ఉష్ణాన్ని గ్రహిస్తుంది.
Q: తక్కువ విశిష్టోష్ణం గల పదార్థాలు ఆలస్యంగా వేడెక్కుతాయి.
A) P, Q లు సరైనవి
B) P సరైంది కానీ Q సరైంది కాదు.
C) P సరైంది కాదు, కానీ Q సరైంది.
D) P, Qలు సరైనవి కావు.

**2.** హైడ్రోక్లోరిక్ ఆమ్లం రసాయన ఫార్ములా రాయండి.

**3.** కిందివాటిని జతపరచండి.

| గ్రూప్ - A | | గ్రూప్ - B |
|---|---|---|
| I) ద్విపుటాకార కటకం | ( ) | A) నిజ ప్రతిబింబాన్ని మాత్రమే ఏర్పరుస్తుంది. |
| II) ద్వికుంభాకార కటకం | ( ) | B) మిథ్యా ప్రతిబింబాన్ని మాత్రమే ఏర్పరుస్తుంది. |
| | | C) నిజ, మిథ్యా ప్రతిబింబాలను ఏర్పరుస్తుంది. |

**4.** పటంలో చూపిన విధంగా ద్వికుంభాకార కటకాన్ని రెండు వేర్వేరు పారదర్శక పదార్థాలతో తయారు చేస్తే అది ఎన్ని ప్రతిబింబాలను ఏర్పరుస్తుంది?



**5.** నిజ జీవితంలో థర్మైట్ విధానానికి సంబంధించి ఏదైనా ఒక అనువర్తనాన్ని రాయండి.

**6.** $C_2H_4O_2$ అణుఫార్ములా గల కర్బన సమ్మేళనానికి సోడియం హైడ్రోజన్ కార్బోనేట్‌ను కలిపినప్పుడు ఏ వాయువు వెలువడుతుంది?

### సెక్షన్ - II

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. **4 × 2 = 8**

**7.** జింక్ ముక్క HC*l*, NaOHలో విడి విడిగా చర్యలో పాల్గొనే ప్రయోగంలో మీరు గమనించిన సామాన్య అంశం ఏమిటి? దాన్ని మీరు ఎలా గుర్తిస్తారు?

**8.** ద్వికుంభాకార కటకం, సమతల పుటాకార కటకం పటాలను గీయండి.

**9.** రాము అయస్కాంత బలరేఖలు వివృతాలు అని చెప్పాడు. రాము వాదనను సవరిస్తూ బలరేఖలు సంవృతాలు అని మీరు అతడిని ఏ ప్రశ్నలు అడుగుతారు?

**10.** చర్యాశీలత శ్రేణిలో ఎగువ భాగాన గల సోడియం, పొటాషియం, మెగ్నీషియం లోహాలను వాటి ధాతువుల నుంచి సంగ్రహించడానికి ఏ పద్ధతిని సమర్థిస్తారు? ఎందుకు?

### సెక్షన్ - III

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. **4 × 4 = 16**

**11.**

| సందర్భం | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| A | 30°C | 50°C | 273 K | 10°C |
| B | 30°K | 50°K | 0°C | 300 K |

i) ఏ సందర్భంలో A, B లు ఉష్ణ సమతాస్థితిలో ఉంటాయి?
ii) ఏ సందర్భంలో ఉష్ణం B నుంచి A కి ప్రయాణిస్తుంది?

**12.** చాలా సందర్భాల్లో ఆకాశం నీలిరంగులో ఉంటుంది. ఈ విధంగా ఆకాశం నీలిరంగులో కనిపించడానికి కారణమైన అణువుల పాత్రను మీరెలా అభినందిస్తారు.

**13.** కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| మూలకం | ఎలక్ట్రాన్ విన్యాసం |
|---|---|
| P | $1s^2\ 2s^2$ |
| Q | $1s^2\ 2s^2\ 2p^6\ 3s^2\ 3p^5$ |
| R | $1s^2\ 2s^2\ 2p^6$ |
| S | $1s^2\ 2s^2\ 2p^4$ |

i) హాలోజన్ కుటుంబానికి చెందిన మూలకం ఏది?
ii) జడవాయు మూలకాన్ని గుర్తించండి.
iii) ఒకే పీరియడ్‌కు చెందిన మూలకాలు ఏవి?
iv) P మూలకం Q మూలకంతో సంయోగం చెందినప్పుడు ఏర్పడే సమ్మేళనం ఫార్ములా రాయండి.

**14.** కింది సమ్మేళాల IUPAC పేర్లను రాయండి.

i) $CH_3 - \underset{\displaystyle OH}{\underset{|}{CH}} - \underset{\displaystyle CH_3}{\underset{|}{CH}} - CH_3$ ii) $CH_3 - CH = CH - CH_3$

### సెక్షన్ - IV

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఉంటుంది.
iii) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు. **2 × 8 = 16**

**15.** మూలకాల ఎలక్ట్రాన్ విన్యాసాలను వివరించడానికి ఉపయోగపడే రెండు నియమాలను ఉదాహరణలతో వివరించండి.

(లేదా)

ఎలక్ట్రాన్ మార్పిడి సిద్ధాంతం ద్వారా సోడియం క్లోరైడ్, మెగ్నీషియం ఆక్సైడ్ అణువులు ఏర్పడటాన్ని వివరించండి.

**16.** ప్రయోగ పూర్వకంగా $\frac{\sin i}{\sin r}$ స్థిరం అని ఎలా నిరూపిస్తారు?

(లేదా)

ఓమ్ నియమాన్ని నిర్వచించండి. ఒక వాహకానికి V/I విలువ స్థిరమని నిరూపించడానికి కావాల్సిన ప్రయోగ విధానాన్ని రాయండి.

### పార్ట్ - B

### సెక్షన్ - I

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు 1 మార్కు. **6 × 1 = 6**

**17.** కింది వాక్యంలోని తప్పును సరిచేసి రాయండి.
త్రిపత్ర కవాటాన్నే మిట్రల్ కవాటం అని అంటారు.

**18.** కింది ఫ్లోచార్టును పరిశీలించి 'A' ఖాళీని పూరించండి.

సమవిభజన → ప్రథమ దశ → A
↓
అంత్యదశ ← చలనదశ ←

**19.** నేను ఊపిరితిత్తుల నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణాన్ని. నేను ఎవరిని?

**20.** కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.
అమీబా - జ్వాలా కణాలు
అనిలిడా - వృక్కాలు
ఆర్థ్రోపోడా - మాల్ఫీజియన్ నాళికలు

**21.** గ్యాస్‌స్టవ్‌లో చిన్న బర్నర్ పెద్ద బర్నర్ కంటే 6.5% గ్యాస్‌ను ఆదా చేస్తుందని కృష్ణ చెప్పాడు. రెండు బర్నర్లు ఒకే విధంగా గ్యాస్‌ను ఖర్చు చేస్తాయని రాము చెప్పాడు. ఇద్దరిలో ఎవరు చెప్పింది సరైంది?

**22.** పటంలో 'X' దేన్ని సూచిస్తుంది.




### సెక్షన్ - II

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. **4 × 2 = 8**

**23.** కాలేయం పైత్యరసాన్ని స్రవించకపోతే ఏమవుతుంది?

**24.** ఇచ్చిన పటం ఏమిటి? దాన్ని ఎవరు కనుక్కున్నారు? ఆకారం ఏమిటి?



**25.** భౌగోళిక వెచ్చదనం నుంచి సంరక్షించుకోవడానికి మనం అనుసరించాల్సిన వ్యూహాలేమిటి?

**26.** నీటివనరుల లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో రైతులు అవలంబించాల్సిన పద్ధతులు రెండింటిని తెలపండి.

### సెక్షన్ - III

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. **4 × 4 = 16**

**27.** కిరణజన్య సంయోగక్రియకు సంబంధించిన ప్రయోగాలు నిర్వహించే ముందు మొక్క నుంచి పత్రహరితాన్ని తొలగించాల్సిన అవసరం ఏమిటి?

**28.** A అతిపెద్ద ధమని. ఇది శరీరభాగాలన్నింటికీ రక్తాన్ని సరఫరా చేస్తుంది. B అతిచిన్న ధమని. ఇది గుండె నుంచి రక్తాన్ని ఊపిరితిత్తులకు తీసుకువెళుతుంది.
i) A, B ధమనుల పేర్లను రాయండి.
ii) A, B ధమనుల్లో ఎలాంటి రక్తం ప్రవహిస్తుంది?

**29.** చేపలు, కప్పలు ప్రతిసారి అధిక సంఖ్యలో శుక్రకణాలు, అండాలు ఉత్పత్తి చేయడానికి కారణం ఏమిటి?

**30.** పంటను, ఆహార పదార్థాలను సంరక్షించుకోవడానికి మనం పురుగుమందులనే (పెస్టిసైడ్స్) వినియోగించాలా లేదా ప్రత్యామ్నాయాల గురించి ఆలోచించాలా? మీ సమాధానానికి తగిన కారణాలు రాయండి.

### సెక్షన్ - IV

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఉంటుంది.
iii) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు. **3 × 8 = 24**

**31.** కిరణజన్య సంయోగక్రియ జరిగేటప్పుడు ఆక్సిజన్ వెలువడుతుందని ఏవిధంగా నిరూపిస్తారు?

(లేదా)

శిశువు లింగ నిర్ధారణలో పురుషుడే బాధ్యత వహిస్తాడని రాధ చెప్పింది. ఆమె సమాధానంతో మీరు ఏకీభవిస్తారా? ఫ్లోచార్టు సహాయంతో మీ సమాధానాన్ని సమర్థించండి.

**32.** పిండిపై లాలాజలం చర్యను అర్థం చేసుకోవడానికి తరగతి గదిలో మీ ఉపాధ్యాయుడు చేసిన ప్రయోగాన్ని వివరించండి.

(లేదా)

కింది పట్టిక సహాయంతో ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| వ. సం | గ్రంథి పేరు | స్థానం | స్రవించే హార్మోన్ | హార్మోన్ ప్రభావం వల్ల శరీరం చూపే ప్రతిస్పందన |
|---|---|---|---|---|
| 1. | పీయూష గ్రంథి | మెదడు అడుగు భాగం | సొమటోట్రోఫిన్ | ఎముక పెరుగుదల |
| | | | గొనాడోట్రోఫిన్ | ముష్కాలు, స్త్రీ బీజకోశాలపైన |
| 2. | థైరాయిడ్ | గొంతు | థైరాక్సిన్ | సాధారణ పెరుగుదల రేటు, జీవక్రియలపైన |
| 3. | స్త్రీ బీజకోశం | ఉదరం కింద | ఈస్ట్రోజన్ | కటివలయం పెరుగుదల, 28 రోజుల రుతుచక్రం నియంత్రణ |
| 4. | ముష్కాలు | ముష్కగోణులు | టెస్టోస్టిరాన్ | పురుషుల్లో ద్వితీయ లైంగిక లక్షణాల అభివృద్ధి |

i) ఎముక పెరుగుదలకు తోడ్పడే హార్మోన్ ఏది?
ii) టెస్టోస్టిరాన్ స్రవించకపోతే ఏమవుతుంది?
iii) థైరాక్సిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి స్థానం ఏది?
iv) గ్రంథులు, హార్మోన్‌ల ప్రాముఖ్యాన్ని వివరించండి.

**33.** మూత్రపిండాల నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం పటం గీసి వివరించండి.

(లేదా)



పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
i) హృదయంలో ఏ వైపున ఆమ్లజని రహిత రక్తం ఉంటుంది?
ii) ఏ ధమని ద్వారా ఆమ్లజని రహిత రక్తం ఊపిరితిత్తులకు చేరుతుంది?
iii) హృదయంలోని ఏ గది నుంచి మహాధమని బయలుదేరుతుంది?
iv) హృదయంలో రక్త ప్రవాహాన్ని నియంత్రించే నిర్మాణాలేవి?

- డి.వి. సుబ్బానాయుడు, ఎం.ఎస్.ఎన్.మూర్తి